# అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్



- ఈ ఏడాది అక్టోబర్ 16న గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆగస్టు, సెప్టెంబర్‌లలో పోలీసు అర్హత పరీక్షలతోపాటు యూపీఎస్సీ, ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీ అర్హత పరీక్షలు ఉండటం, గ్రూప్–1 పరీక్షల సన్నద్ధతకు మరింత సమయం ఇవ్వాలని అభ్యర్థులు కోరడంతో కమిషన్ సానుకూలంగా స్పందించింది.